క్లుప్తంగా

రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి


ప్రధానమంత్రి లైవ్ ప్రోగ్రాంను రైతులకు చూపిస్తున్న ఏఈఓ సునీల్ కుమార్

రేగోడ్(మెదక్): మండలంలోని రైతులకు శనివారం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి డబ్బులు రూ.2వేల చొప్పున రైతుల ఖాతాల్లో నేరుగా జమ అయ్యాయని ఏఈఓ సునీల్‌కుమార్ అన్నారు. మండలంలోని 5,443 మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరిందని చెప్పారు. ఈ ప్రోగ్రాం కింద రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి గురించి ప్రధానమంత్రి లైవ్ ప్రోగ్రాం చూపించారు. రైతుల ఖాతాల్లో పడిన రూ.2వేలు మెస్సేజ్‌ను చూసుకొని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతులు శ్రీశైలం, మాణిక్ రావు, గంగారం తదితరులు పాల్గొన్నారు.

సన్మానం


సురేశ్‌ను సన్మానిస్తున్న పార్టీ నాయకులు


నర్సాపూర్: ఉమ్మడి మెదక్ జిల్లా టెలికాం సలహా కమిటీ సభ్యుడిగా నియమితులైన బీజేపీ నాయకుడు, మున్సిపాలిటీ కౌన్సిలర్ సురేశ్‌ను బీజేపీ నాయకులు శనివారం సన్మానించారు. పార్టీ సభ్యత్వ జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ మురళీధర్‌గౌడ్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీయాదవ్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేశ్‌గౌడ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్, పార్టీ నాయకులు రమణ రావు, బాల్‌రాజ్, చంద్రయ్య ఉన్నారు.

రామాయంపేటలో..


రమేశ్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

రామాయంపేట(మెదక్): టెలికాం బోర్డు సలహా సంఘం కమిటీ సభ్యుడిగా నిజాంపేట మండలం నందిగామకు చెందిన ఆకుల రమేశ్‌ను నియమించారు. ఈ మేరకు టెలికాం శాఖ అధికారులు నియామకం ప్రతిని విడుదల చేశారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ.. టెలికాం బోర్డు విస్తరణ విషయమై తన వంతుగా ప్రయత్నించడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్‌రావు కృషితోనే తనను సభ్యుడిగా నియమించారని పేర్కొన్నారు. అనంతరం ఆయన్ను శనివారం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఇతర నాయకులు వెల్మల సిద్ధరాం, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు రమేశ్, పార్టీ జిల్లా నాయకుడు కుస్తి శంకర్, తదితరులు సన్మానించారు.

అంగన్‌వాడీలో వైద్యపరీక్షలు


వైద్యపరీక్షలు చేస్తున్న ఏఎన్‌ఎంలు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని రాజిపేట, శేరితండా, కౌడిపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏఎన్‌ఎంలు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. శనివారం ఆయా గ్రామాల్లో ఏఎన్‌ఎంలు రేణుక, రాజమణి, మజీదాబేగం, శిరోమణి అంగన్‌వాడీ కేంద్రంలోని గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు వైద్య పరీక్షలు చేసి, రోగనిరోధక టీకాలు వేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సుజాత, అనూష, కమల తదితరులు పాల్గొన్నారు.

వివాహితను వేధించిన వ్యక్తులపై కేసు నమోదు

పాపన్నపేట(మెదక్): వివాహితను వేధింపులకు గురి చేస్తున్న ఓ వ్యక్తితో పాటు అతని సోదరుడిపై కేసు నమోదు చేసినట్లు పాపన్నపేట ఎస్‌ఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని అర్కెలకు చెందిన గడీల శేషసైనారెడ్డితో పాటు అతని అన్న శ్రీనివాస్‌రెడ్డి అదే గ్రామానికి చెందిన ఓ వివాహితను వేధిస్తున్నట్లు ఫిర్యాదు అందడంతో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.


చిన్నశంకరంపేట(మెదక్): కొర్విపల్లిలో అన్నపూర్ణదేవి అవతారంలో దుర్గామాత


హవేళిఘణాపూర్(మెదక్): కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు


పెద్దశంకరంపేటలో ..

మహాశక్తి పాహిమాం.. రక్షమాం

జిల్లా వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రులు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో ప్రతిష్ఠించిన అమ్మవార్లకు శనివారం భక్తులు ప్రత్యేక పూజలతో పాటు కుంకుమార్చన నిర్వహించారు. మూడోరోజు ఆలయాల్లో అమ్మవారిని అన్నపూర్ణదేవి అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.


చిలప్‌చెడ్(నర్సాపూర్): ఫైజాబాద్‌లో దుర్గామాత సేవలో భక్తులు


అల్లాదుర్గంలో..


కౌడిపల్లి(నర్సాపూర్): వెంకట్రావ్‌పేటలో..


టేక్మాల్(మెదక్): బొద్మట్‌పల్లిలో అమ్మవారికి పూజలు


కౌడిపల్లి(నర్సాపూర్): నల్లపోచమ్మకు పూజలు చేస్తున్న భక్తులు

చీడపీడలపై జాగ్రత్తలు తీసుకోవాలి: ప్రవీణ్‌కుమార్


సూరారంలో వరిపంటను పరిశీలిస్తున్న ఏఓ ప్రవీణ్‌కుమార్

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని సూరారం గ్రామంలో వరి పంటలను వ్యవసాయశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చీడపీడల నివారణకు అవసరమైన సూచనలు చేశారు. రైతులు సన్నరకం వరి పంటపై అప్రమత్తంగా ఉండాలని కోరారు.

కాలభైరవస్వామికి పూజలు


వెల్మకన్నలో కాలభైరవస్వామికి పూజలు చేస్తున్న భక్తులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్నలోని కాలభైరవస్వామికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. శనివారం అర్చకుడు ఉమాశంకరశర్మ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ రాజేందర్, గ్రామస్తులు పూజలు చేశారు. దీంతోపాటు బాలవీర హనుమాన్ ఆలయంలో అర్చకుడు మెట్టురాములుశర్మ ఆధ్వర్యంలో గ్రామస్తులు పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు.

కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు

సాక్షి ఎఫెక్ట్..

అల్లాదుర్గం(మెదక్): ఏళ్ల తరబడి ఉన్న కాల్వలు, కుంటలను కబ్జా చేస్తే, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఇరిగేషన్ ఏఈ తిలక్‌రాజ్ హెచ్చరించారు. సెప్టెంబర్ 30న యథేచ్ఛగా కాల్వల కబ్జా అనే శీర్షికతో సాక్షిలో వార్త ప్రచురితమైంది. దీంతో ఈ వార్తకు స్పందించిన కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని బహిరన్‌దిబ్బ రహదారిపై ఉన్న కాల్వను కబ్జా చేసిన ప్రాంతాన్ని ఏఈ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాల క్రితమే అక్కడ కాల్వ ఉందని, కాల్వపై పీఆర్ శాఖ రోడ్డు వేసినప్పుడు కల్వర్టు నిర్మించినట్లు చెప్పారు. ఎక్కడైన చిన్న, పెద్ద కాల్వలను కబ్జా చేస్తే చట్టా ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేస్తామన్నారు. బహిరన్‌దిబ్బ గ్రామ చౌరస్తాలో రియల్ ఎస్టేట్ వ్యాపారి కాల్వల కబ్జా చేసింది వాస్తవమేనన్నారు. విచారణ చేపట్టి కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామని ఏఈ చెప్పారు.

కాల్వే లేదంటున్న రెవెన్యూ అధికారులు

కాల్వల కబ్జాపై అల్లాదుర్గం సర్వేయర్, ఆర్‌ఐలు సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. 50 ఏళ్ల క్రితం రోడ్డు వేసినప్పుడే కాల్వపై కల్వర్టు నిర్మించారు. కాల్వ ఉంటనే నీళ్లు వెళ్లేందుకు కల్వర్టు నిర్మిస్తారని గ్రామస్తులు చెబుతుంటే, అక్కడ కాల్వ లేదని, రెవెన్యూ రికార్డుల్లో సహితం లేదని సర్వేయర్ చెప్పాడం గమనార్హం. కాల్వ లేదని రెవెన్యూ అధికారులు తప్పుడు నివేదిక తయారు చేయడంపై గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కాల్వ కబ్జా చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారిపై చర్యలు తీసుకోకుంటే ఆందోళన చేపడుతామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. విచారణ పేరుతో రెవెన్యూ అధికారులు తప్పుడు నివేధికలు ఇస్తే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.


బహిరన్‌దిబ్బ గ్రామ శివారులో కబ్జాకు గురైన కాల్వను పరిశీలిస్తున్న ఇరిగేషన్ ఏఈ

నార్సింగి మండల తపస్ నూతన కమిటీ

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండల తపస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా తీగుళ్ల స్వామి (జెడ్పీహెచ్ఎస్, నార్సింగి), పాతూరి భాస్కర్‌రెడ్డి (యూపీఎస్, సంకాపూర్)లను ఎన్నుకున్నట్లు తపస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్లం, లక్ష్మణ్ తెలిపారు. ఉపాధ్యక్షుడిగా నాగవేందర్ రావు, ప్రసాద్, శివజ్యోతి, కోశాధికారిగా నరేష్‌గౌడ్, కార్యదర్శులుగా గోపాల్, స్వామి, రేఖ, రమేశ్, సహ కార్యదర్శులుగా నందు, రాజు, శ్వేత, కార్యవర్గ సభ్యులుగా సంతోష్, పద్మశ్రీ, గీత, కల్యాణి, శివ, పుష్పలత, మాధవి, యాదగిరి ఎన్నికైనట్లు తెలిపారు.

మెలకువలతో మెరుగైన సేవలు

● మిషన్ భగీరథ ఈఈ సంపత్ కుమార్

చిన్నశంకరంపేట(మెదక్): గ్రామాల్లో మంచినీటి సరాఫరా చేసే వాటర్‌మెన్‌లు, శిక్షణతో మరింత మెరుగైన సేవలు అందిస్తారని మిషన్ భగీరథ ఈఈ సంపత్ కుమార్ అన్నారు. శనివారం చిన్నశంకరంపేటలో నాలుగు రోజుల పాటు శిక్షణ పొందిన మంచినీటి పర్యవేక్షకులకు శిక్షణ ధ్రువీకరణ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీటి నాణ్యత పరీక్షలపై అవగాహన, ప్లంబింగ్ – పైప్‌లైన్ లీకేజీలు, గేట్‌వాల్, నల్లాకనెక్షన్‌ల రిపేర్, సింగిల్‌ఫేజ్ పంప్‌సెట్, ప్యానేల్, చేతిపంపు రిపేర్‌పై శిక్షణ అందించినట్లు తెలిపారు. ఈ శిక్షణతో గ్రామాల్లో మంచినీటి సరాఫరాలో సమస్యలు తలెత్తితే.. స్వయంగా సమస్యను పరిష్కరించేలా శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దామోదర్, ఎంపీఓ గిరిజారాణి, ఏఈ భిక్షపతి పాల్గొన్నారు.


నీటసరఫరా పర్యవేక్షకులకు శిక్షణ ధ్రువీకరణ పత్రాలను అందించిన ఈఈ సంపత్ కుమార్

నిషేధిత మందులు విక్రయిస్తే చర్యలు

● కౌడిపల్లి ఏడీఏ పుణ్యవతి

కౌడిపల్లి(నర్సాపూర్): ఎరువుల దుకాణం డీలర్లు నిషేధిత పురుగుల మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏడీఏ పుణ్యవతి హెచ్చరించారు. శనివారం మండల కేంద్రం కౌడిపల్లిలోని ఆగ్రోస్ రైతుసేవాకేంద్రం, భాగ్యలక్ష్మి ట్రేడర్స్, మన గ్రోమోర్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, స్టాక్, ధరలపట్టికను, క్రిమిసంహారక మందులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ.. డీలర్లు ప్రభుత్వ అనుమతి ఉన్న ఎరువులు, క్రిమిసంహారక మందులు మాత్రమే విక్రయించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఓ స్వప్న, ఏఈఓలు పాల్గొన్నారు.


కౌడిపల్లిలో మనగ్రోమోర్‌లో క్రిమిసంహారక మందులను తనిఖీ చేస్తున్న ఏడీఏ, ఏఓ

ఉపాధి పనుల్లో పారదర్శకత తప్పనిసరి

కొల్చారం(నర్సాపూర్): ఉపాధి పనుల్లో పారదర్శకత తప్పనిసరిగా ఉండాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. బడ్జెట్ తయారీ, వన మహోత్సవం, నీటి కుంటల ఏర్పాటు, పండ్ల తోటల పెంపకం, వ్యవసాయ అనుబంధ పనుల ప్రణాళిక, తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో ఎంపీడీఓ కృష్ణవేణి, ఏపీవో మహిపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఆర్డీఓ శ్రీనివాసరావు


శివ్వంపేట(నర్సాపూర్): ప్రభుత్వ కళాశాలలో..


నర్సాపూర్‌లోని వైపర్ కాలేజీలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న లెక్చరర్లు, విద్యార్థినులు

రామ రామ ఉయ్యాలో..

జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. శనివారం ఆయా గ్రామాల్లో బతుకమ్మ సంబరాలను వైభవంగా నిర్వహించారు. పలు కళాశాలల్లో లెక్చరర్లు, విద్యార్థులు బతుకమ్మలను పేర్చి రామ రామ ఉయ్యాలో, శ్రీరామ రామ ఉయ్యాలో.. అంటూ పాటలు పాడుతూ.. బతుకమ్మ ఆడారు. అనంతరం బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేశారు.


చిలప్‌చెడ్(నర్సాపూర్): చండూర్‌లో..


చిన్నశంకరంపేట(మెదక్): ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినులు


టేక్మాల్‌లో..


పెద్దశంకరంపేట(మెదక్): ప్రభుత్వ కళాశాలలో..


కౌడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ..


తూప్రాన్‌లో..


వెల్దుర్తి(తూప్రాన్): జూనియర్ కళాశాలలో..

సంక్షిప్త వార్తలు

◆ బ్యాంకు ఎదుట వినియోగదారుల ధర్నా



అల్లాదుర్గం(మెదక్): సర్వర్ డౌన్‌తో ఐదు రోజులుగా బ్యాంకులో లావాదేవిలు నిలిచిపోవడంతో ఆగ్రహించిన వినియోగదారులు బ్యాంకు ఎదుట ధర్నా చేశారు. శనివారం ఈ సందర్భంగా వినియోగదారులు మాట్లాడుతూ.. మండలంలోని గడిపెద్దాపూర్ సెంట్రల్ బ్యాంకులో ఐదు రోజులుగా సర్వర్ డౌన్‌తో డబ్బులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముస్లాపూర్, గడిపెద్దాపూర్ తండా, ముస్లాపూర్ తండాలకు పింఛన్‌దారులు బ్యాంకులో డబ్బులు తీసుకునేందుకు అవస్థలు పడుతున్నారు.

◆ ట్రాక్టర్ బ్యాటరీల చోరీ

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని సూరారం గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు ట్రాక్టర్ బ్యాటరీలను ఎత్తుకెళ్లారు. సూరారం గ్రామానికి చెందిన కొరివి రవి పొలం ముగియడంతో ట్రాక్టర్‌ను ఇంటి ఎదుట పెట్టాడు. గుర్తు తెలియని దుండగులు రాత్రి సమయంలో బ్యాటరీని చోరీ చేశారు. ఈ విషయంపై పోలీస్‌లకు సమాచారం అందించినట్లు తెలిపారు.

◆ బెల్టు షాపులపై దాడులు

రేగోడ్(మెదక్): మండలంలోని వెంకటాపూర్‌లో బెల్టు షాపులపై శనివారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఒక బెల్ట్‌షాపు నిర్వాహకుడిపై కేసు నమోదు చేశారు. మరో దుకాణంపై దాడి చేసినా మద్యం లభించిన విషయం ధ్రువీకరించలేదు. ఇదే విషయమై జిల్లా ఎక్సైజ్ ఎస్పీ శ్రీనివాస్‌రెడ్డిని వివరణ కోరగా.. అధికారులు వస్తున్న విషయం తెలుసుకొని నిర్వాహకుడు జాగ్రత్త పడి ఉంటారని, పూర్తి వివరాలు అధికారులను అడిగి తెలుసుకుంటానని చెప్పారు.

◆ 14వ వార్డులో నీటి సమస్య

నర్సాపూర్: మున్సిపాలిటీలోని 14వ వార్డులో మార్కెట్ రోడ్డులో నీటి సమస్యతో తాము ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు తెలిపారు. ప్రభుత్వ నల్లాల నుంచి నీళ్లు తక్కువగా వస్తున్నాయని, నీళ్ల సన్నగా ధారలాగా రావడంతో తమ అవసరాలకు సరిపోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. తమ వార్డులో సుమారు 40 రోజుల నుంచి నీటి సమస్య ఉందని వారు తెలిపారు. మున్సిపల్ సిబ్బందికి చెప్పినా.. ప్రయోజనం లేదని వారు ఆరోపించారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

◆ అక్రమాలపై డీలర్‌కు నోటీసులు

వెల్దుర్తి(తూప్రాన్): గ్యాస్ సరఫరాలో అక్రమాలకు పాల్పడిన అధికారులు డీలర్‌కు నోటీసులు అందజేశారు. భర్తీ(నిండు) సిలిండర్ నుంచి ఖాళీ సిలిండర్‌లోకి గ్యాస్‌ను అక్రమంగా రీఫిల్లింగ్ చేస్తూ మండలంలోని దామరంచ గ్రామస్తులకు ఇండేన్ గ్యాస్ సిబ్బంది రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన ఘటనపై పౌరసరఫరాల జిల్లా అధికారులు ఎస్‌వీఆర్ గ్యాస్ డీలర్ శ్రీనివాస్‌రెడ్డికి నోటీసులు పంపిణీ చేశారు.

◆ వైన్ షాపులో చోరీ

నర్సాపూర్: పట్టణంలోని మెయిన్ రోడ్డుపై ఉన్న ఓ వైన్ షాపులో శుక్రవారం రాత్రి చోరి జరిగిందని ఎస్‌ఐ లింగం అన్నారు. దుకాణంలోని క్యాష్ కౌంటర్‌లో ఉన్న రూ. 10వేల నగదు, దుకాణానికి అమర్చిన సీసీ కెమెరాల డీవీఆర్ బాక్స్‌ను దొంగలు ఎత్తుకు పోయారని చెప్పారు. షాపులో పనిచేసే నారాయణరావు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

◆ కోతుల బెడదకు చర్యలు



శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రంలో కోతుల బెడద నివారణకు కాంగ్రెస్ నాయకుడు నవీన్‌గుప్తా చర్యలు తీసుకొన్నారు. తన తల్లిదండ్రులు అంజమ్మ, మల్లేశం జ్ఞాపకార్థం కోతులను బంధించేందుకు తన సొంత డబ్బులు రూ 2.50 లక్షలతో ప్రత్యేక వాహనాన్ని తయారు చేయించారు. కాంగ్రెస్ నాయకులు, పీఎస్‌జీ యువసేన సభ్యులు, గ్రామస్తుల సహకారంతో కోతులను బోనులోకి బంధించారు.